

భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆరతులు



10/-

భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి ఆరతులు





శ్రీ పెసల సుబ్బరామయ్య

భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆరతులు

సర్వ స్వామ్యములు - సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ వారివి.

2025 సం|| - **500** కాపీలు

2025 సం|| - **500** కాపీలు



కాపీల కొరకు: శ్రీ సాయి మాష్టర్ సేవా ట్రస్ట్ , గొలగమూడి (PO) , నెల్లూరు జిల్లా - **524321**

వెల : 10/-

ముందుమాట

(శ్రీ ఎక్కిరాల భరద్వాజగారి ముందుమాటతో కలిపి మా మాట)

ఆధ్యాత్మిక జీవితానికి మహాత్ములనాశ్రయించి తీరాలని సకల వేదాంతసారమని యోగశాస్త్రమైన భగవద్గీతలో భగవంతుడైన శ్రీ కృష్ణుడు చెప్పాడు. అంతేకాదు తానూ, అటువంటి జ్ఞానీ వేరు గాదని కూడా చెప్పాడు.

కానీ ద్వాపరయుగంలోనే కొన్ని వేలమంది మానవులలో ఆత్మజ్ఞానానికై ప్రయత్నమైనా చేసేవాడు ఏ ఒక్కడో వుంటాడని గూడా కృష్ణుడు చెప్పాడు. అటువంటప్పుడు ఈ కలియుగంలో బ్రహ్మజ్ఞాని, భగవంతుడూ అయిన సద్గురువెక్కడ దొరుకుతాడు? అందుకని భగవంతుడే గురువై దత్తాత్రేయుడుగా అవతరించి, ఆయనయే యిటీవల శిరిడీ సాయిబాబాగా, నెల్లూరు జిల్లాలో శ్రీ భగవాన్ వెంకయ్యస్వామిగా అవతరించారు. వీరు మహాసమాధి చెందాక కూడా పూర్వం వలనే భక్తులను కష్టాలలో ఆదుకొనడమేగాక, తమ భౌతికరూపంలో గూడా దర్శనమిస్తున్నారు. శ్రీ సాయినాథుడు, శ్రీ వెంకయ్యస్వామి తమను సులభంగా సేవించుకొనే సాధనాలన్నింటినీ తెల్పారు. ఇవి 3 విధాలు: 1. సమగ్రమైన చరిత్ర పారాయణ 2. సత్సంగము 3. ఆరతులు

శ్రీ శిరిడీ సాయిబాబా తన భక్తుడైన భీష్మతో ఆరతులు వ్రాయించుకుని ఆ ఆరతులను పాడించుకొని ఆనందించారు.

అవి కాకుండా ఇంకా కొన్ని ఆరతులను కలిపి 1922లో ఖపరే అను భక్తుడు 'శ్రీ సాయి సగుణోపాసన' అను చిన్న గ్రంథమును ముద్రించారు. ఈ రోజు మనము శ్రీ సాయినాథుని మందిరములలో పాడే ఆరతులు అవియే. అయితే శ్రీ భగవాన్ వెంకయ్యస్వామికి కూడా ప్రత్యేకముగా ఆరతులు లేనందువలన శ్రీ సాయి ఆరతులలో 'సాయి'కి బదులుగా 'స్వామి', 'శిరిడీ సాయి'కి బదులుగా 'గొలగమూడి వెంకయ్యస్వామి' అని మార్చి ఆనాడు సాయి విన్న ఆరతులను నేడు భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి ముందు అందరూ కలిసి సామూహికముగా, రాగయుక్తముగా, భావయుక్తముగా పాడుకుంటే బాగుండునని మా చిన్న ప్రయత్నము. సర్వశాస్త్రముల సారము ఈ ఆరతులలో నిక్షిప్తమై యున్నది. అందువలన సర్వదేవతా స్వరూపుడైన శ్రీ వెంకయ్యస్వామికి 4 వేళలా ఆరతులు పాడి శ్రీ స్వామివారి ఆశీస్సులను పొంది మన జీవితాలను సార్థకం చేసుకుందాం.

సాయి చరిత్రలో ఖపర్డే అను భక్తుడు ఆరతికి ఆలస్యముగా వచ్చాడని మశీదులోనికి రానీయకుండా గేటు దగ్గరనుంచే సాయినాథుడు విభూతి యిచ్చి పంపేశారు. 24 గంటలకాలంలో మన సొంత పనులకు 23గంటలు వాడుకున్నా కనీసం ఒక గంట కాలమైనా 4 ఆరతులకు కలిపి సమర్పించగలుగుతాము.

ఒక భక్తుడు తాను చెప్పుకున్న కాలముకంటే 2 నిమిషాలు ముందుగా వెళ్ళిపోయేవాడు. అలా రెండు రోజులు

అయిన తర్వాత శ్రీ వెంకయ్యస్వామి ఆ భక్తునికి స్వప్నములో అగుపించి అతని చొక్కా కాలర్ పట్టుకొని మందిరములోనికి లాక్కొని వచ్చి గడియారం చూపుతున్నారు. ఆ గడియారం ఉదయం 6గం॥ 28ని॥ చూపుతున్నది. తాను నిత్యము మందిరములో ఆరున్నర గంటలవరకు ఉంటానని చెప్పుకున్న దానికంటే రెండు నిమిషాలు తక్కువ వున్నది. నిజానికి అప్పుడు సమయం రాత్రి 12 గంటలు కావొస్తున్నది.

శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాష్టారుగారు తన జీవిత కాలములో ఒక్క నిముషము ఆలస్యము కాకుండా అందరితో ఆరతి చేయించేవారు. ఒక్క నిమిషము కూడా ఆలస్యము చేయకుండా సమయపాలన చేయుట ముఖ్యము. మనకు కొండంత అండ అయిన శ్రీ స్వామివారు కోరినది కాకుండా మిగిలినవి ఎన్ని సమర్పించినా అదంతా మన తృప్తి మాత్రమే అవుతుంది. కాలము భగవంతునికి సమర్పించే గొప్ప సాధనము ఆరతులు. వివేక వైరాగ్యాలను ఉపయోగించి ఆరతులలోని భావాలను ఆచరించే ప్రయత్నం చేస్తే ఆ మహనీయుడు మనము వద్దన్నా అనంత ఆనందాన్ని మనకు అనుగ్రహించడము ఎందరో భక్తులఅ నుభవము.

"వాళ్ళుండేదాన్ని బట్టి గదయ్యా మనముండేది" అన్న శ్రీ స్వామివారి మాటలు మన దృష్టిలో ఉండి ఈ ఆరతులు ప్రతి ఒక్కరూ చేసుకున్నట్లయితే వారి అండ ఎప్పుడూ మనకున్నట్లే.

ఆచార్య ఎక్కిరాలభరద్వాజ, 20-8-87, ఒంగోలు

ఓం సాయి నా మాట

నేను అనుకోకుండానే 1985 వ సం॥లో శిరిడీ వెళ్ళితిని. విశేషమేమనగా అప్పటివరకు సాయినాథుని గురించి తెలియదు. పరమాత్ముని లీలలు విచిత్రమైనవి కదా! సాయినాథుడు నన్ను తన చెంతకు రప్పించుకొని ఆ ప్రేరణ కలిగించినందుకు, శివనేశన్ స్వామీజీ నన్ను ఆ సమయమున ఆదరించినందుకు, అదే సమయములో శిరిడీలోని ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారిని పరిచయము చేయించినందుకు సాయినాథునికి ఆజన్మాంతము ఋణపడి వున్నాను. ముద్రణకై ప్రోత్సహించిన భక్తులను ఆశీర్వదించమని కోరుతూ.

రచయిత: సాయిదాస్ (యం. కృష్ణ)

భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి మహారాజ్‌కీ జై
మేలుకొలుపు ఆరతి

(1)

1. జోడించి చేతులు పాదములపై - శిరస్సు వంచితిని వెంకయ్యస్వామి
   నా మొర వినమని - వేడుకొంటిని
2. భక్తిభావము ఉండీ, లేకయో - నీ దరి చేరితిని
   దయతో మమ్ము సద్గురునాథా - చూడమంటిని
3. అనంతమైనా నీ పదసేవను - కోరితినో దేవా
   ఆ భావమునే నా హృదయములో - నిలుపుమయా దేవా
4. నీ చరణాలలో కొద్దిగ స్థానము - నీయుమా దేవా
   తుకారామ్ అందరికీ - బోధించాడయ్యా

(2)

1. పాండురంగా లేవవయ్యా - తెల్లవారెను
   వైష్ణ సమూహము గరుడ స్తంభము - చెంతన నిలిచెను
2. గరుడ స్తంభము నుండి - మహా ద్వారము వరకు
   దేవాధి దేవులు దర్శనమునకై వేచి వున్నారు
3. శుక సనకాదులు నారద తుంబుర - భక్త శిఖామణులు
   త్రిశూల ఢమరు ధరించి నిలిచే - గిరిజా శంకరుడు
4. కలియుగమందున నామదేవుడు - నిన్ను కీర్తించే
   తదేక దృష్టితో జనాబాయి - నిన్నే స్మరియించే

(3)

1. లే - లెమ్ము శ్రీ వెంకయ్యస్వామి - దర్శనమీయవా దారిద్య్ర రోగ
   తాపము నుండి - ము కాపాడవా
2. నిన్ను వదలిన అంధకారము - మా దరి చేరినది

అజ్ఞానులైనా మమ్ములచేరి – మోహింపచేసినది
3. యోగమాయను వదలించుటకై - శక్తి లేదయ్యా
మాయ నుండి ముక్తుని చేసి – దర్శనమీయుమయా
4. ఓ - గొలగమూడివాసా - సూర్యదేవునివలే
చీకటిని పోగొట్టి మాకు - దర్శనమీయుమయా
5. ఆదిశేషుడే నీ మహిమలను - వర్ణించలేడయ్యా
ఏ విధంబుగా నీ గుణగానము చేయుదుమో దేవా ||లే లెమ్ము|
6. నిర్మలమైన మనస్సుతో భక్తులు - నీ ద్వారము నందు
నిను పూజించి సేవించుటకై - నిలిచి యున్నారు
7. ధ్యానస్థులైన మిమ్ములచూసి - మనస్సు భ్రమియించే
మీ వచనాలను గ్రోలుటకై - మా మది తపియించె
8. తల్లి పుత్రుని చూసిన విధముగా - నను చూడుము దేవా
దీన బాంధవా - లక్ష్మీరమణా - కరుణించుము దేవా
9. మధుర వాక్కులు తెల్పి మా - తాపము పోగొట్టుము
మా కొరకై మీకు దేవాధిదేవా - పెడితిమి కష్టాలు
10. సహించి మా మొర ఆలకించి - దర్శనమీయవా
దారిద్ర్య రోగ తాపము నుండి - మము కాపాడవా ||లే లెమ్ము||

(4)

1. పాండురంగా నిద్దురలేచి - దర్శనమీయుమా
అరుణోదయము అయినది దేవా - మము గమనించుమా
2. వేచియున్నది సాధుసంతా - భక్త సమూహము
నిద్రా సుఖమును వదలి మంగళ - రూపము చూపుము
3. మహాద్వారములో నిలిచిన మనస్సు - ఉవ్విళ్ళూరెను
మీ దర్శనము చేయవలెనని మా మది కోరెను

4. అమ్మా - రుక్మిణీ దేవీ - నీవైనా మాపై
కరుణను చూపి - పాండురంగని నిద్దుర లేపుమా
5. స్వర్గదేవతలు మీ నామమునే - జపించుచున్నారు
గరుడా హనుమంతులు మీ - ద్వారములో నిలిచారు
6. మేలుకొలుపు విష్ణుదాసుడు - చేయ నిలిచాడు
తలుపులు తెరిచిన ఆరతిత్తునని - వేచి ఉన్నాడు

(5)

1. చేయుదమా పంచారతి - వెంకయ్యస్వామికి ఆరతి
2. లే లెండు బంధువులారా - లేచెను రమానాథుడు
3. స్థిరమైన మనస్సుతో - చేయుదమా ధ్యానము
4. కృష్ణనాథా దత్తస్వామి - మా మదిలో నీవేనోయీ

(6)

మేలుకొలుపు ఆరతినిచ్చిన - గొలగమూడివాసా
దివ్య రూపమును చూపుము మాకు - గైకొని సేవా
1. కామక్రోధముల నా మనస్సును - వత్తిగా చేసీ
వైరాగ్యమనే నేతిలోనా - ఆ వత్తిని తడిపి
స్వామిపై గల గురుభక్తీయను - జ్యోతి వెలిగించి
ఆ వెలుతురులో ప్రకాశించిన - గురుదేవుల చూచి
ద్వైతము నశించి జీవుడు - తత్స్వరూపి ఆయే దేవా || దివ్య ||
2. ఆకాశములో భూమిపైన - నీవే వ్యాపించి
దత్తాత్రేయా స్వామి - గొలగమూడిలో నివసించి
అక్కడ నుండి కష్టాలలో - భక్తులను కాపాడుతూ
సుర నరులకు తెలియరాని - మహిమలు చూపుతు
యోగుల హృదయ కమలములో - నివసించే దేవా || దివ్య ||

3. నీ యశో తేజ దుందుభులు - గగనాన మ్రోగే
గొలగమూడిలో భక్త సమూహము - దర్శనము కోరే
విని నీ వచనామృతములు వారు - భ్రాంతిని కోల్పోయిరి
దురభిమానములను వదులుకొని – దాసోహంబనిరి
దాసులను అనుగ్రహించి – దర్శనమీయవా
||దివ్య|| || మేలుకొలుపు||

(7)

1. మాలో కలిగిన భక్తి - మేలుకొలుపు జ్యోతి
2. పంచ ప్రాణముల జీవభావమే - స్వామికి ఆరతి
3. నీకు - పండరినాథా గొలగమూడివాసా
4. చేతులు జోడించి ప్రభు పాదములపై – శిరస్సునుంచెద
5. నీ మహిమలను ఏ విధంబుగా వర్ణించగలను
6. మీ దర్శనముచే బ్రహ్మహత్య - పాపము నశించు
7. రాయీ రఖుమాబాయి ఇద్దరు - చెంతన నిలిచారు
8. మయూర పింఛా చామరములతో వేచి ఉన్నారు
9. దీపము వెలుగులో తుకారాముడు - నిను కీర్తించాడు
10. ఇటుకరాతిపై పండరినాథుడు శోభించుచున్నాడు

(8)

1. లే లెండి ఓ సాధువులారా - హితము తెలుసుకొండి
నశించిపోవును ఈ దేహం - దైవాన్ని తలచుకొండి
2. ఇటుకపై నిలిచిన పరమేశ్వరుని - దివ్యపాదములను
దర్శించి పూజించి ఆనందించుము - స్వర్గ సుఖాలను
3. లేవండి లేవండి తొందరగా - కోవెల కెళ్ళెదము
మేలుకొలుపు ఆరతినిచ్చిన - తొలగును పాపాలు

4. అమ్మా రుక్మిణి పరంధాముని - నిద్దుర లేపమ్మా
దృష్టి తగలని వెన్నను స్వామికి నైవేద్యమీయమ్మా
5. డోలు మరియు భాజంత్రీలు - మ్రోగెను ద్వారమునా
వెంకయ్యస్వామికి ఆరతి జరిగెను - అట్టి సమయమునా
6. శంఖములతో సింహనాదములు - చేయుచున్నారు
నామదేవుడు స్వామి చరణములకు - మ్రొక్కుచున్నాడు

(9)

వెంకయ్యస్వామి - నా కన్నతల్లి - మీ చరణాలలో నాకు చోటియ్యి
దత్తాత్రేయుడే నా కన్నతల్లి - మీ చరణాలలో - నాకు చోటియ్యి
|| వెంకయ్యస్వామి ||

శ్రీ సచ్చిదానంద సద్గురు భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి మహారాజ్‌కీ జై

(10)

1. నీలాల గగనాన భాస్కరుండు - ఉదయించి వెలిగే
ఈ మానవుడిని బంధించలేక - కలిపురుషుడు అలిగే
చేతులు జోడించి చేసేము నీకు - గురుప్రార్థనా
సమర్థ గురు స్వామినాథ వినుమా - మనోవేదనా
2. రవి చీకటి పోగొట్టును శ్రీ - గురువజ్ఞానం
గురుదేవులకు ఆ సూర్యదేవుడు - కాదు సమానం
జ్ఞానమెన్నడు నశింపబోదు- చీకటి విధమున || సమర్థ గురు||
3. రవి రాకతో చీకటి మరి - వ్యాధులు పోవును
గురుకృపచే మనలో - దుష్కర్మలు పోవును
త్యజించి అభిమానము గురువుపై నిలుపు భావన ||సమర్థ గురు||
4. గురుదేవులకు త్రిమూర్తుల - ఉపమానము వలదు

భక్తకోటిని తరింపవలసిన – మహాపురుషుడు
మనోభీష్టములు సిద్ధించాలని ఈయుమా దీవెన ||సమర్థ గురు||

5. సమాధి విడిచి ఓ గురు - మందిరానికి రా
నీ వచనమ్ములు ఎంతో మధురము - ఓ గురుదేవా
మా పాపాలను పోగొట్టి నీవు చూపుమా కరుణా ||సమర్థ గురు||
6. ఆహా ఎంతటి మంచి సమయము - శ్రీ గురు లేచెను
కష్టాలన్ని కడతేర్చుచు గురు - భక్తులబ్రోచెను
ఇంతమంచి గురు ఈ జగమందు ఈ విధి దొరుకునా|| సమర్థ గురు||
7. గురుకృపా లేనిదే జీవితం - కాదు సార్థకమ్
హితము తెలియక వ్యర్థము - చేయకు జీవితమ్
కోరికలన్ని సిద్ధింపజేయు-గురుకృపా కలిగిన || సమర్థ గురు |
8. నా హృదయ మందిరములో - శ్రీ గురు నిలువుమా
పరోపకారము చేయుటకు - సద్బుద్ధి నీయుమా
ఆలకించుమా ఓ గురుదేవా - విజ్ఞాపనా || సమర్థ గురు ||

(11)

తెల్లవారగనే గురు అష్టకమును - ఎవరైతే పఠించుదురో
భ్రమలన్ని తొలగించుకొని నిత్యము - శాంతి పొందెదరు
వెంకయ్యస్వామి ఈ తత్వమును ఈ బాలకునికి ఏ విధి నేర్పించెనో
ఆ విధముగా శ్రీ కృష్ణునికి వినయమున - నమస్కరించితిని

(12)

స్వామి చూపుమా కరుణా నీ పిల్లలను బ్రోవుమా ||2||
అసత్యమైనది ఈ జగమంతా అంతట నీదే మహిమా ||2|| ||స్వామి ||
నేనంధుడను నీ దాసుడను ఒకసారి దర్శనమీయుమా|| 2|| ||స్వామి||
ఏమని తెలుపుదు అలసిపోతిని-తులసివ్వ అనేగనుమా ||2|| ||స్వామి||

(13)

కరుణించి బ్రోవరా ఇపుడైనా స్వామి
నీవే నా తల్లిదండ్రి తోబుట్టువోయీ ||కరుణించి||
నేనంధుడను నీ సేవకుడను
నేనెరుగలేను (3) నీ మహిమ లీలలు ||కరుణించి||
వ్యర్థంబు చేసితి నా వయస్సంతా
చివరకు తోడు (3) ఎవ్వరు రారు ||కరుణించి||
వాకిలిని చిమ్మే చీపురు వక్కెమ్మ
వెంకయ్యస్వామి (3) కరుణించవోయీ ||కరుణించి||

(14)

నీకు నైవేద్యమును ఏమర్పించెదను స్వామీ? ||2||
నీ భక్తులదాసిని కరుణించుము శ్రీ హరీ ||2||
మృష్టాన్న భోజనం చేసే శ్యామ సుందరా ||2||
ఈ దీనురాలి ఈ రొట్టె ముక్కను తినెదవా ||2||
నీవు పరీక్షించకు నా సత్యమును భగవంతా! శ్రీకాంతా
మధ్యాహ్నరాత్రి గడిచే నిలువు మా చెంతా తీర్చుకొరతా
ఈ మేలుకొలుపు ఆరతి కాగానే నీకు భక్తులు ||2||
ఎన్నెన్నో రకాల నివేదనలను తెత్తురు ||నీకు నైవేద్యమును||

(15)

శ్రీ సద్గురు వెంకయ్యస్వామి ||2||
మము రక్షింపగా వేగమే రావోయి ||2||
నే పాపిని - నే పతితుడను ||2||
నను ఉద్ధరించవా - స్వామి గురుదేవా ||2||
నీవు శాంతి క్షమలకు – నిలయం ||2||

సంసార సంద్రమును దాటించవా గురు ||2||
గురుదేవా స్వామి మహదేవా - ఈ పామరుని బ్రోవా
త్వరగ రావేలా - త్వరగ రావేలా
నను కాపాడి తరింపజేయుమా దేవా||2|| ॥ శ్రీ సద్గురు ॥

శ్రీ సచ్చిదానంద సద్గురు భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి మహరాజ్కీ జై

రాజాధిరాజ యోగిరాజ పరబ్రహ్మ శ్రీ సచ్చిదానంద సద్గురు భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి మహరాజ్క జై

(మేలుకొలుపు ఆరతి కార్యక్రమము సమాప్తము)

స్వామి సూక్తి

సంపూర్ణ విశ్వాసంతో ఇక్కడకొచ్చి ఏదనుకుంటే అది అయ్యేదే గదయ్యా

ఆరతులు గూర్చి సార్

1. ఒకసారి ఒక గ్రంథం రచిస్తున్నప్పుడు మంచి విషయాలు స్వామి స్ఫురింప చేసినవి మరలా మరిచిపోతారేమోనని వ్రాసుకుంటూండటం వలన ఆరతికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చారు. ఆరతి తర్వాత చెప్తూ అవసరమనుకుంటే స్వామి మరలా స్ఫురింపచేస్తారు. అది మరచి వ్రాసుకుంటూ ఆరతులు ఆలస్యంగా రావటాన్ని ఖండించారు.

భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి మహారాజ్‌కీ జై
మధ్యాహ్న ఆరతి
(1)

1. చేయుదుమా పంచారతి - శ్రీ స్వామికి ఆరతి
   స్వామికి ఆరతి - శ్రీ వెంకయ్యకు ఆరతి
2. లేలెండు బంధువులారా - లేచెను రమానాథుడు
   స్వామి రమానాథుడు - లేచెను రమానాథుడు
3. స్థిరమైన మనస్సుతో - చేయుదుమా ధ్యానమ్
   వెంకయ్యస్వామి ధ్యానమ్ - చేయుదుమా ధ్యానమ్
4. కృష్ణనాథా వెంకయ్యస్వామి - మా మదిలో నీవేనోయీ
   దత్త వెంకయ్యస్వామి - మా మదిలో నీవేనోయీ

(2)

ఆరతి వెంకయార్యా - సర్వసృష్టికి దాతా - నీ చరణ ధూళిగను
నను చేయుము దేవా - కావుము దేవా || ఆరతి ||

1. కామము దహియించి - స్వామి ము కరుణించి
   ముముక్షుకు స్వదృష్టి-నీవు కరుణించు రంగా-కరుణించు రంగా
   || ఆరతి||
2. ఏ విధి కొలచెదరో - ఆ రీతిగ ఫలితము
   భావము ఏ విధమో-ఆ విధి అనుభవము-విధి అనుభవము
   || ఆరతి ||
3. నీ నామ స్మరణంబు - కలిగించును తృప్తి
   నీ లీల పఠనముచే- మాకు దొరుకును ముక్తి - దొరుకును ముక్తి
   || ఆరతి ||

4. కలియుగమందున - నీవు బ్రహ్మ స్వరూపం
ధరించి వచ్చితివి - స్వామి దత్త దిగంబర - దత్త దిగంబర
|| ఆరతి ||

5. ప్రతి శనివారమున - నిను కొలచినవారి
కష్టాలు కడతేర్చి-చుము కరుణించు స్వామి-కరుణించు స్వామి
|| ఆరతి||

6. నాకున్న సంపదలు - నీ చరణాలసేవకై
అంకితమిచ్చితిని - ఓ దేవాధిదేవా - దేవాధిదేవా|| ఆరతి||

7. స్వచ్ఛమైన ఉదకమును - కోరే చాతకపక్షి
కరుణించి బ్రోవుమయా - స్వామి దర్శనమిచ్చి - దర్శనమిచ్చి
|| ఆరతి||

(3)

జయదేవ - జయదేవ దత్తా అవధూత ఓ స్వామి అవధూతా
నీ చరణ కమలములపై - శిరస్సుంచి మ్రొక్కితి ||జయదేవ||

1. ధర్మము నశియించే - వేళా జన్మించి
నాస్తికులందరినీ - రమియింప జేసి
ఎన్నెన్నో నీ దివ్య - మహిమలు చూపించి
ఆపదలన్నీ నీవు నశియింపజేసి ||జయదేవ||

2. అవధూత రూపాన - దర్శనము యిచ్చి
మూఢులకు ఓ స్వామి - కనులు తెరిపించి
సోంపల్లి వంశాన నీవు - జన్మంబు ఎత్తి
ద్వైత భావంబను సంశయము విడచి ||జయదేవ||

3. హిందూ ముస్లిముల భేదం లేదంటివి
మానవ రూపాన - జన్మను పొందితివి

అందరిపై నీ దృష్టి - ఒకటని చాటితివి
అందరు ఒకటేనంటూ - జగతికి తెల్పితివి ||జయదేవ||

4. వెంకయార్య నీకు - కోటి దండాలు
నీ మహిమయే తొలగించు - మా పాపాలు
నీ కృపయే కలిగిన - తొలగు ఆపదలు
శక్తి నీయుము దేవా - చేసేందుకు భజనలు ||జయదేవ||

(4)

గొలగమూడియే పండరిపురము - స్వామి రమానాథుడు స్వామి
రమానాథుడు - వెంకయ్యస్వామి రమానాథుడు
శుద్ధ భక్తియే చంద్రభాగ - పుండరీకుడు భావం కాగా
పుండరీకుడు భావం కాగా పుండరీకుడు భావం కాగా
రండి - రండి భక్తులారా - మన స్వామిని మ్రొక్కండి
స్వామిని మ్రొక్కండి - వెంకయ్యస్వామిని మ్రొక్కండి
రోశిరెడ్డి పిలిచే స్వామి - నీవు తొందరగా రావోయీ
తొందరగా రావోయీ - స్వామి తొందరగా రావోయీ

(5)

1. నీ పాద కమలాలకు ప్రణామమ్; నా కన్నులలో నీ దివ్యరూపమ్
2. ప్రేమతో నిన్ను - ఆనందముగా; పూజింతుననే -శ్రీ నామదేవా
3. తల్లివి నీవే - తండ్రియు నీవే ; బంధువు నీవే - మిత్రుడవు
4. విద్యయు నీవే-ధనమును నీవే ; సర్వము నీవే - దేవాధిదేవా
5. దేహము చేతా - మాటలచేతా; యింద్రియములు-మనస్సు చేతా
6. ఆత్మ చేతా - చేసిన పనులు; నారాయణునికి – అర్పితము
7. అచ్యుతం-కేశవం-రామనారాయణం; కృష్ణదామోదరం
వాసుదేవం హరిం

8. శ్రీధరం మాధవం-గోపికా వల్లభం; జానకీ నాయకం - రామచంద్రం భజే

(6)

హరే రామ హరే రామ రామ రామ హరే హరే||
హరేకృష్ణ హరేకృష్ణ - కృష్ణ కృష్ణ హరే హరే||

ఓం నారాయణ ఆది నారాయణ ॥2॥

హరి: ఓం గురుదేవ దత్త

(7)

హరి: ఓం యజ్ఞేన యజ్ఞమయజంత దేవస్తాని ధర్మాణి
ప్రథమాన్యాసన్! తేహనాకం మహిమానస్సచంత
యత్రపూర్వే సాధ్యాఃస్సంతి దేవా: !
ఓమ్ రాజాధిరాజాయ ప్రసహ్యసాహినే
నమో వయం వై శ్రవణాయ కుర్మహే
సమే కామాన్ కామ కామాయ మహ్యం
కామేశ్వరో వైశ్రవణో దదాతు!
కుబేరాయ వైశ్రవణాయ మహారాజాయ నమః
ఓం స్వస్తి సామ్రాజ్యం భోజ్యం,
స్వారాజ్యం, వైరాజ్యం, పారమేష్యం, రాజ్యం
మహారాజ్య మాధిపత్య మయం సమంతపర్యా
ఈస్యా! స్సార్వభౌమఃస్సార్వాయుషాన్!
తదాపరార్ధాత్ పృథివ్యై సముద్ర పర్యంతాయ
ఏకరాళ్ళితి తదప్యేష శ్లోకోఅభిగీతో మరుతః
పరివేష్టారో మరుత్తస్యావసన్ గృహే!
ఆవిక్షితస్య కామప్రేర విశ్వేదేవా: సభాసద ఇతి ॥

శ్రీ నారాయణ వాసుదేవ సచ్చిదానంద సద్గురు భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి మహారాజ్‌కీ జై !

(8)

1. అనంతా నిన్నెట్లు - పూజింపవలెనో!
   అనంతా నిన్నెట్లు - సేవించవలెనో?
   అనంతా నిను పొగడ - శేషునికి రాకా
   నమస్కారం సాష్టాంగ - గొలగమూడివాసా
2. స్మరియించు కొందురు - నిత్యము నీ నామం
   స్థిరముగ నుంచుము మాలో - నీ భక్తిభావం
   మాయ మోహాలను - హరియించు దాతా || నమస్కారం ||
3. భక్తులను ఎల్లప్పుడు - కనిపెట్టుకుంటూ
   లౌకికులకు అజ్ఞానిగా - కనిపించుకుంటూ
   మాలోన తిరిగే - మోక్షప్రదాతా || నమస్కారం ||
4. మానవ జన్మంబునే - ధరియించి నీవు
   నరులకు సార్థకుడవై - నివసించినావు
   అహమిడిచితె స్వామి ప్రేమకు లేదయ్య కొరతా ||నమస్కారం||
5. జ్ఞానంబు తెలియని - మము చేరదీసి
   ముద్దులతో ముంచెత్తి - ధన్యులుగా చేసి
   ప్రేమలతో ముద్దులను - కురిపించు దాతా || నమస్కారం ||
6. దేవతలు కొలిచేటి - నీ పాదములకు
   శుకాదులసమానం - నీ పాదములకు
   ప్రయాగాది తీర్థాలు - గల పాదములకు || నమస్కారం ||
7. నీ పాదపద్మాలు చూసి గోపికలు
   నీ చిత్స్వరూపములో - రమియించినారు

అట్టి క్రీడలు జరిపిన - భాగ్య విధాతా || నమస్కారం ||

8. చిత్తముతో అడిగేను - నే చేతులెత్తి
అత్యంతమైన - భావంబు సల్పి
సంసార సంద్రాన్ని - దాటించు దాతా || నమస్కారం ||

(9)

దేవా! యిటు రావా - స్వామి దిగంబరా
అఖండరూపా - సర్వము నీవే వ్యాపించి
వేదవిదా! అనసూయా త్రికుమారా || దేవా యిటురావా ||

1. కాశిలో స్నానజపం - ప్రతినిత్యం
కొల్హాపురిలో భిక్షం - తుంగభద్ర జలం
త్రాగెదవు - మాహురులో నిదురించె || దేవా యిటురావా ||

2. జోలెను ధరియించి - త్రిశూలము
ఢమరును కూడా ధరించి - నాలుగు విధాలుగా
భక్తులను బ్రోచిన ముక్తిప్రదాతా || దేవా యిటురావా ||

3. నీవు పాదుకలు - జపమాలా
కమండలము - మృగచర్మమును ధరియించితివి
జటలోనా - నాగశేషుడు వెలిగే || దేవా యిటురావా ||

4. నిన్నే ధ్యానించే - ప్రతి గృహము
నిలయము నీకు - లక్ష్మీ తాండవ మాడునులే
ఆపదలు - తొలగించి రక్షించె || దేవా యిటురావా ||

5. నిత్యము నీ ధ్యానమ్ - గురుదేవా
నిరతము దర్శన భాగ్యం - దేవా కన్నులకు
నీ నామం - ఆనందమిచ్చే స్వామి || దేవా యిటురావా ||

(10)

1. దేవా సత్స్వరూపమ్ - ఆనంద దీపమ్
   జగోత్పత్తి స్థితిలయలకు - నీవేరా మూలమ్
   భక్తులకై ధరియించి - మానుష్య రూపమ్
   ప్రణామిల్లెదన్ వెంకయ్యస్వామి మహేశమ్
2. అజ్ఞానం తొలగించే - భాస్కరుని తేజం
   ఋషులకు మునులకు - నీవే ధ్యాన గమ్యమ్
   నిర్గుణడవు నీవేరా - సృష్టిలో సర్వమ్ || ప్రణామిల్లెదన్ ||
3. విడిపించి భక్తులకు - సంసార బంధమ్
   కలిగింతువయ్యా - నిత్య సంతోషమ్
   కలియుగంబున నీవు - ఎత్తితివి జన్మమ్ || ప్రణామిల్లెదన్ ||
4. ఎల్లప్పుడు వేప - చెట్టు నివాసమ్
   ఆ చెట్టు చేదులో - పోసి అమృతమ్
   ఆ చెట్టును చేసావు - నీవు కల్పవృక్షమ్ || ప్రణామిల్లెదన్ |
5. ఆ కల్పవృక్షంబు - నీడే శరణ్యమ్
   అందరికి ఒసగితివి - ఓ దేవా అభయమ్
   భుక్తి - ముక్తీ నిచ్చు - ప్రేమావతారమ్ || ప్రణామిల్లెదన్ ||
6. అనేకమయినా నీ - లీలా విలాసమ్
   అహమనీ స్వామి - నీ దివ్య రూపమ్
   మహిమలను చూపెట్టె - శ్రీ దత్త రూపమ్ || ప్రణామిల్లెదన్ ||
7. సత్పురుషులు కొలిచేరు - నీ దివ్య రూపమ్
   సాధుసజ్జనులకు - నీవేరా గమ్యమ్
   భక్తులను కాపాడె - కళ్యాణ రామమ్ || ప్రణామిల్లెదన్ ||
8. సాక్షాత్ పరబ్రహ్మ - అవతారమూర్తిమ్

జన్మాది రహితుడు - శ్రీ రామ రూపమ్
మీ దర్శనమ్ నాకు - స్వర్గ సోపానమ్ ॥ ప్రణామిల్లెదన్ ॥

9. ఓ స్వామీ - కృపాసాగరా అఖిలా - సర్వార్థ సిద్ధిప్రదా
సాటిలేని - మీ పాదధూళిని గూర్చి - బ్రహ్మయైనా కీర్తించలేడు
సద్భక్తితో కరములు జోడించి - నిన్నే శరణంటిని ప్రభో
మీ పాద కమలము తప్ప - ఇలలో వేరే లేదు దైవమ్

10. దత్తరూపుడా - రాఘవోత్తమా
భక్తి కార్యములు – నెరవేర్చుమా
ప్రభు మాయచే – వ్యాకులంబైనా
చిత్తశుద్ధికై - ధ్యానించెదను

11. శరచ్చంద్రుని - కిరణ ప్రకాశమ్
దయాసాగర - స్వామి తేజమ్
నిన్నాశ్రయించిన - కలుగును మోక్షమ్
నశియించిపోవును - భక్తులకు తాపమ్

12. ఉపాసనా దైవమా వెంకయార్య
ఉపాసకుడినైన - నా పూజలనుగొని
తుమ్మెద మకరందము - గ్రోలునట్లు
మా మది మీ పైనా - నిలిచేలా దీవించు

13. అనేక జన్మాల - పాపాలకర్మమ్
నీ దర్శనముచే - హరియించి పోవున్
వెంకయ్యస్వామి - కరుణించవయ్యా
నా తప్పులన్నీ - మన్నించవయ్యా

14. వెంకయ్యస్వామి - చరణామృతముచే
పరిశుద్ధులైనా - భక్తజనావళి

సంసార దోషం - నివారించబడి
పరమపదమునే - పొందగలరు
15. భక్తితో - ఈ స్తోత్రం - ఎవ్వరు పఠించెదరో
తన్మయత్వమును పొంది - స్వామికృపను పొందగలరు

(11)

జ్ఞానేంద్రియములతో - కర్మేంద్రియములతో
ఈ నాటి వరకు నే - పలికిన పలుకులు
తెలిసో తెలియకో - చేసిన పనులన్ని
మన్నించి బ్రోవుమా - స్వామి మహాప్రభో

శ్రీ సచ్చిదానంద సద్గురు వెంకయ్యస్వామి మహరాజ్ కీ జై

రాజాధిరాజ యోగిరాజ పరబ్రహ్మ శ్రీ సచ్చిదానంద సద్గురు భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి మహరాజ్ కీ జై

(మధ్యాహ్న ఆరతి కార్యక్రమము సమాప్తము)

ఆరతులు గూర్చి సార్

1. మనకు అసందర్భంగా వచ్చే ఆలోచనలు అహంకారానికి గుర్తు అని అంటే స్వామికృప కన్నా మన ఆలోచనలు, పనులవలన అన్నీ జరుగుతున్నాయని మన దృఢమైన విశ్వాసం

భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి మహారాజ్‌కీ జై
సాయం సంధ్య ఆరతి
(1)

ఆరతి వెంకయార్యా - సర్వసృష్టికి దాతా - నీ చరణ ధూళిగను
నను చేయుము దేవా - కావుము దేవా || ఆరతి ||

1. కామము దహియించి - స్వామి మము కరుణించి
ముముక్షుకు స్వదృష్టి-నీవు కరుణించు రంగా-కరుణించు రంగా
|| ఆరతి||

2. ఏ విధి కొలచెదరో - ఆ రీతిగ ఫలితము
భావము ఏ విధమో-ఆ విధి అనుభవము-విధి అనుభవము
|| ఆరతి ||

3. నీ నామ స్మరణంబు - కలిగించును తృప్తి
నీ లీల పఠనముచే- మాకు దొరుకును ముక్తి - దొరుకును ముక్తి
|| ఆరతి ||

4. కలియుగమందున - నీవు బ్రహ్మ స్వరూపం
ధరించి వచ్చితివి - స్వామి దత్త దిగంబర - దత్త దిగంబర
|| ఆరతి ||

5. ప్రతి శనివారమున - నిను కొలచినవారి
కష్టాలు కడతేర్చి-చుము కరుణించు స్వామి-కరుణించు స్వామి
|| ఆరతి||

6. నాకున్న సంపదలు - నీ చరణాలసేవకై
అంకితమిచ్చితిని - ఓ దేవాధిదేవా - దేవాధిదేవా|| ఆరతి||

7. స్వచ్ఛమైన ఉదకమును - కోరే చాతకపక్షి
కరుణించిబ్రోవుమయా - స్వామి దర్శనమిచ్చి - దర్శనమిచ్చి ||ఆరతి||

(2)

గొలగమూడియే పండరిపురము - స్వామి రమానాథుడు స్వామి
రమానాథుడు - వెంకయ్యస్వామి రమానాథుడు
శుద్ధ భక్తియే చంద్రభాగ - పుండరీకుడు భావం కాగా
పుండరీకుడు భావం కాగా పుండరీకుడు భావం కాగా
రండి - రండి భక్తులారా - మన స్వామిని మ్రొక్కండి
స్వామిని మ్రొక్కండి - వెంకయ్యస్వామిని మ్రొక్కండి
రోశిరెడ్డి పిలిచే స్వామి - నీవు తొందరగా రావోయీ

తొందరగా రావోయీ – స్వామి తొందరగా రావోయీ

(3)

1. నీ పాద కమలాలకు ప్రణామమ్; నా కన్నులలో నీ దివ్యరూపమ్
2. ప్రేమతో నిన్ను - ఆనందముగా; పూజింతుననే -శ్రీ నామదేవా
3. తల్లివి నీవే - తండ్రియు నీవే ; బంధువు నీవే - మిత్రుడవు
4. విద్యయు నీవే-ధనమును నీవే ; సర్వము నీవే - దేవాధిదేవా
5. దేహము చేతా - మాటలచేతా; యింద్రియములు-మనస్సు చేతా
6. ఆత్మ చేతా - చేసిన పనులు; నారాయణునికి – అర్పితము
7. అచ్యుతం-కేశవం-రామనారాయణం; కృష్ణదామోదరం వాసుదేవం హరిం
8. శ్రీధరం మాధవం-గోపికా వల్లభం; జానకీ నాయకం - రామచంద్రం భజే

(4)

హరే రామ హరే రామ రామ రామ హరే హరే|
హరేకృష్ణ హరేకృష్ణ - కృష్ణ కృష్ణ హరే హరే||

ఓం నారాయణ – ఆది నారాయణ ॥2॥
హరి: ఓం గురుదేవ దత్త
(5)

1. అనంతా నిన్నెట్లు - పూజింపవలెనో!
   అనంతా నిన్నెట్లు - సేవించవలెనో?
   అనంతా నిను పొగడ - శేషునికి రాకా
   నమస్కారం సాష్టాంగ - గొలగమూడివాసా
2. స్మరియించు కొందురు - నిత్యము నీ నామం
   స్థిరముగ నుంచుము మాలో - నీ భక్తిభావం
   మాయ మోహాలను - హరియించు దాతా ॥ నమస్కారం ॥
3. భక్తులను ఎల్లప్పుడు - కనిపెట్టుకుంటూ
   లౌకికులకు అజ్ఞానిగా - కనిపించుకుంటూ
   మాలోన తిరిగే - మోక్షప్రదాతా ॥ నమస్కారం ॥
4. మానవ జన్మంబునే - ధరియించి నీవు
   నరులకు సార్థకుడవై - నివసించినావు
   అహమిడిచితే స్వామి ప్రేమకు లేదయ్య కొరతా ॥నమస్కారం॥
5. జ్ఞానంబు తెలియని - మము చేరదీసి
   ముద్దులతో ముంచెత్తి - ధన్యులుగా చేసి
   ప్రేమలతో ముద్దులను - కురిపించు దాతా ॥ నమస్కారం ॥
6. దేవతలు కొలిచేటి - నీ పాదములకు
   శుకాదులసమానం - నీ పాదములకు
   ప్రయాగాది తీర్థాలు - గల పాదములకు ॥ నమస్కారం ॥
7. నీ పాదపద్మాలు చూసి గోపికలు
   నీ చిత్స్వరూపములో - రమియించినారు

అట్టి క్రీడలు జరిపిన - భాగ్య విధాతా || నమస్కారం ||

8. చిత్తముతో అడిగేను - నే చేతులెత్తి
అత్యంతమైన - భావంబు సల్పి
సంసార సంద్రాన్ని - దాటించు దాతా || నమస్కారం ||

(6)

దేవా! యిటు రావా - స్వామి దిగంబరా
అఖండరూపా - సర్వము నీవే వ్యాపించి
వేదవిదా! అనసూయా త్రికుమారా || దేవా యిటురావా ||

1. కాశిలో స్నానజపం - ప్రతినిత్యం
కొల్హాపురిలో భిక్షం - తుంగభద్ర జలం
త్రాగెదవు - మాహురులో నిదురించె || దేవా యిటురావా ||

2. జోలెను ధరియించి - త్రిశూలము
ఢమరును కూడా ధరించి - నాలుగు విధాలుగా
భక్తులను బ్రోచిన ముక్తిప్రదాతా || దేవా యిటురావా ||

3. నీవు పాదుకలు - జపమాలా
కమండలము - మృగచర్మమును ధరియించితివి
జటలోనా - నాగశేషుడు వెలిగే || దేవా యిటురావా ||

4. నిన్నే ధ్యానించే - ప్రతి గృహము
నిలయము నీకు - లక్ష్మీ తాండవ మాడునులే
ఆపదలు - తొలగించి రక్షించె || దేవా యిటురావా ||

5. నిత్యము నీ ధ్యానమ్ - గురుదేవా
నిరతము దర్శన భాగ్యం - దేవా కన్నులకు
నీ నామం - ఆనందమిచ్చే స్వామి || దేవా యిటురావా ||

(7)

1. దేవా సత్స్వరూపమ్ - ఆనంద దీపమ్
   జగోత్పత్తి స్థితిలయలకు - నీవేరా మూలమ్
   భక్తులకై ధరియించి - మానుష్య రూపమ్
   ప్రణామిల్లెదన్ వెంకయ్యస్వామి మహేశమ్
2. అజ్ఞానం తొలగించే - భాస్కరుని తేజం
   ఋషులకు మునులకు - నీవే ధ్యాన గమ్యమ్
   నిర్గుణడవు నీవేరా - సృష్టిలో సర్వమ్ || ప్రణామిల్లెదన్ ||
3. విడిపించి భక్తులకు - సంసార బంధమ్
   కలిగింతువయ్యా - నిత్య సంతోషమ్
   కలియుగంబున నీవు - ఎత్తితివి జన్మమ్ || ప్రణామిల్లెదన్ ||
4. ఎల్లప్పుడు వేప - చెట్టు నివాసమ్
   ఆ చెట్టు చేదులో - పోసి అమృతమ్
   ఆ చెట్టును చేసావు - నీవు కల్పవృక్షమ్ || ప్రణామిల్లెదన్ |
5. ఆ కల్పవృక్షంబు - నీడే శరణ్యమ్
   అందరికి ఒసగితివి - ఓ దేవా అభయమ్
   భుక్తి - ముక్తీ నిచ్చు - ప్రేమావతారమ్ || ప్రణామిల్లెదన్ ||
6. అనేకమయినా నీ - లీలా విలాసమ్
   అహమనీ స్వామి - నీ దివ్య రూపమ్
   మహిమలను చూపెట్టె - శ్రీ దత్త రూపమ్ || ప్రణామిల్లెదన్ ||
7. సత్పురుషులు కొలిచేరు - నీ దివ్య రూపమ్
   సాధుసజ్జనులకు - నీవేరా గమ్యమ్
   భక్తులను కాపాడె - కళ్యాణ రామమ్ || ప్రణామిల్లెదన్ ||
8. సాక్షాత్ పరబ్రహ్మ - అవతారమూర్తిమ్

జన్మాది రహితుడు - శ్రీ రామ రూపమ్
మీ దర్శనమ్ నాకు - స్వర్గ సోపానమ్ ॥ ప్రణామిల్లెదన్ ॥

9. ఓ స్వామీ - కృపాసాగరా అఖిలా - సర్వార్థ సిద్ధిప్రదా
సాటిలేని - మీ పాదధూళిని గూర్చి - బ్రహ్మయైనా కీర్తించలేడు
సద్భక్తితో కరములు జోడించి - నిన్నే శరణంటిని ప్రభో
మీ పాద కమలము తప్ప - ఇలలో వేరే లేదు దైవమ్

10. దత్తరూపుడా - రాఘవోత్తమా
భక్తి కార్యములు – నెరవేర్చుమా
ప్రభు మాయచే – వ్యాకులంబైనా
చిత్తశుద్ధికై - ధ్యానించెదను

11. శరచ్చంద్రుని - కిరణ ప్రకాశమ్
దయాసాగర - స్వామి తేజమ్
నిన్నాశ్రయించిన - కలుగును మోక్షమ్
నశియించిపోవును - భక్తులకు తాపమ్

12. ఉపాసనా దైవమా వెంకయార్య
ఉపాసకుడినైన - నా పూజలనుగొని
తుమ్మెద మకరందము - గ్రోలునట్లు
మా మది మీ పైనా - నిలిచేలా దీవించు

13. అనేక జన్మాల - పాపాలకర్మమ్
నీ దర్శనముచే - హరియించి పోవున్
వెంకయ్యస్వామి - కరుణించవయ్యా
నా తప్పులన్నీ - మన్నించవయ్యా

14. వెంకయ్యస్వామి - చరణామృతముచే
పరిశుద్ధులైనా - భక్తజనావళి

సంసార దోషం - నివారించబడి
పరమపదమునే - పొందగలరు
15. భక్తితో - ఈ స్తోత్రం - ఎవ్వరు పఠించెదరో
తన్మయత్వమును పొంది - స్వామికృపను పొందగలరు

(8)

1. నను తల్లి విడిచిన - నను తండ్రి విడిచిన నే ఓర్చుకొందును
నా భార్యా పిల్లలు విడిచినగాని నే ఓర్చుకొందును
నా అత్తమామలు బంధువులిడిచిన నే ఓర్చుకుందును
ఓ దత్త గురు స్వామి నీవే అలిగిన నే బ్రతుకలేను
2. నా మేనకోడలు నా వదిన మరియు ప్రియబాంధవులు
ప్రియస్వజనులు మిత్రులు సఖులు నా గూర్చివారు
ఆలోచించకపోయినగాని నే ఓర్చుకొందును
ఓ దత్త గురు స్వామి నీవే అలిగిన నే బ్రతుకలేను
3. స్త్రీలు యువకులు పిన్నలు పెద్దలు తరుణులు వృద్ధులు
మంచివారును మరి చెడువారు సాధువు సజ్జనులు
నన్ను గురించి అడుగకపోయినా నే ఓర్చుకొందును
ఓ దత్త గురు స్వామి నీవే అలిగిన నే బ్రతుకలేను
4. నను తత్వవేత్తలు మరి పండితులు జ్ఞానులు రాజులు
విదుషీమణులు మరి బుద్ధిమంతులు సన్యాసులందరు
తపస్వులందరు నను కోపగించిన నే ఓర్చుకొందును
ఓ దత్త గురు స్వామి నీవే అలిగిన నే బ్రతుకలేను
5. కవికోదులు సిద్ధులు యోగులు మరి నిష్పాపులు
గృహ గ్రామదేవులు కులదేవులు మరి దుష్టపిశాచాలు
భూతాలు ఢాకినులు అలిగిన నే ఓర్చుకొందును

ఓ దత్త గురు స్వామి నీవే అలిగిన నే బ్రతుకలేను

6. పశువులు పక్షులు పురుగులు సర్వజీవ జంతువులు
వృక్షములు మరి పాషాణములు నది పర్వతాలు
పంచభూతములు అలిగిన గాని నే ఓర్చుకొందును
ఓ దత్త గురు స్వామి నీవే అలిగిన నే బ్రతుకలేను

7. చంద్రుడు సూర్యుడు నవగ్రహములు మరి యక్షకిన్నరులు
ఆకాశమందలి నక్షత్రములు మరి దేవేంద్రుడు
యమధర్మరాజు నాపై అలిగిన నే ఓర్చుకుందును
ఓ దత్త గురు స్వామి నీవే అలిగిన నే బ్రతుకలేను

8. నా మనస్సు వాక్కు చపలచిత్తము మరియు శరీరము
కాలము మరియు సర్వదిక్కులు సర్వజగత్తు
త్రిభువనములు నాపై అలిగినగాని నే ఓర్చుకొందును
ఓ దత్త గురు స్వామి నీవే అలిగిన నే బ్రతుకలేను

9. మదమత్సరమను సర్పంబు నన్ను కాటువేసినను
గురుదేవులను పూజించే రుచి ఎల్లప్పుడుండవలె
ప్రపంచ విషయములు మరిచిపోయి దృఢమైన భక్తీ
నా హృదయములో నింపుము దేవా అని వేడుకొంటిని

10. ద్వేషము కోరిక నశియించునట్లుగా చేయుము దేవా
స్వామి రూపము నా మదిలో నిలుపుము దేవా
జగమంతా నీవే నా పైన ప్రేమ కలిగించు దేవా
నే కోరే భిక్షను అనుగ్రహించి బ్రోవుము దేవా

(9)

హరి: ఓం యజ్ఞేన యజ్ఞమయజంత దేవస్తాని ధర్మాణి
ప్రథమాన్యాసన్! తేహనాకం మహిమానస్సచంత

యత్రపూర్వే సాధ్యాఃస్సంతి దేవా: !
ఓమ్ రాజాధిరాజాయ ప్రసహ్యసాహినే
నమో వయం వై శ్రవణాయ కుర్మహే
సమే కామాన్ కామ కామాయ మహ్యం
కామేశ్వరో వైశ్రవణో దదాతు!
కుబేరాయ వైశ్రవణాయ మహారాజాయ నమః
ఓం స్వస్తి సామ్రాజ్యం భోజ్యం,
స్వారాజ్యం, వైరాజ్యం, పారమేష్యం, రాజ్యం
మహారాజ్య మాధిపత్య మయం సమంతపర్యా
ఈస్యా! స్సార్వభౌమఃస్సార్వాయుషాన్!
తదాపరార్ధాత్ పృధివ్యై సముద్ర పర్యంతాయ
ఏకరాళ్ళితి తదప్యేష శ్లోకోఅభిగీతో మరుతః
పరివేష్టారో మరుత్తస్యావసన్ గృహే!
ఆవిక్షితస్య కామప్రేర విశ్వేదేవా: సభాసద ఇతి ॥

శ్రీ నారాయణ వాసుదేవ సచ్చిదానంద సద్గురు భగవాన్
శ్రీ వెంకయ్యస్వామి మహరాజ్‌కీ జై !

(11)

జ్ఞానేంద్రియములతో - కర్మేంద్రియములతో
ఈ నాటి వరకు నే - పలికిన పలుకులు
తెలిసో తెలియకో - చేసిన పనులన్ని
మన్నించి బ్రోవుమా - స్వామి మహాప్రభో

శ్రీ సచ్చిదానంద సద్గురు వెంకయ్యస్వామి మహరాజ్ కీ జై

రాజాధిరాజ యోగిరాజ పరబ్రహ్మ శ్రీ సచ్చిదానంద సద్గురు భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి మహరాజ్ కీ జై

(సాయం సంధ్య ఆరతి కార్యక్రమము సమాప్తము)

1. మన మనస్సు భగవంతుని మీద ఉండవలసిన సమయంలో అన్య ఆలోచనలు వచ్చాయంటే దానికి ముఖ్యకారణం పాపం ఎక్కువగా ఉండటం, పుణ్యం తక్కువగా ఉండటమని అందువలన పుణ్యం పెంపొందించుకోవాలని చెప్పేవారు.

భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి మహారాజ్‌కీ జై
పవళింపు ఆరతి

(1)

పవళింపు ఆరతి నీకు - గొలగమూడివాసా ఓ దత్తా అవధూత
- పంచతత్వ దీపములనే - వెలిగించెదమయ్య

1. నిరాకారా స్వామి నీకు - ఆకారమొచ్చె - స్వామి ఆకారమొచ్చె
   సర్వదిశలకు స్వామి దివ్య - వెలుగు వ్యాపించె ||పవళింపు||
2. రాజస సాత్విక తమో గుణాలచే-మాయా జనియించె -
   స్వామి మాయా జనియించె
   ఆ మాయ నుండి ద్వితీయ మాయా - ఎట్లు ఉదయించె ||పవళింపు||
3. సప్త సాగర మైదానములో-ఆటలు ఆడితివి- స్వామి ఆటలు ఆడితివి
   ఆటలు ఆడి సంపూర్ణముగా - లీలలు చూపితివి | పవళింపు||
4. బ్రహ్మాండములను కనులకు చూపిన-దీన దయాళుడు-
   స్వామి పరమ దయాళుడు
   అమాయకుడనే-ఆత్మీయుడనే - తుకారాముడు || పవళింపు||

(2)

జగమున జ్ఞానంబు - ఆయేను శూన్యంబు
పాండురంగ అవతారం - స్వామి నీ జన్మంబు
ఆరతి జ్ఞానరాజా - స్వామి మంగళతేజా
సాధు సజ్జనులు - కొలిచిరి జగమంతా || ఆరతి జ్ఞానరాజా||
ఆరతి వెలిగించి నిలిచిరి గోపికలు
పాడిరి నామమును - నారద తుంబురులు || ఆరతి జ్ఞానరాజా||
జగతికి చూపితివి - నీవు బ్రహ్మ స్వరూపం
రామ జనార్ధనా - సాష్టాంగ ప్రణామమ్ || ఆరతి జ్ఞానరాజా||

(3)

ఆరతి తుకారామా - స్వామి సద్గురుధామా
సచ్చిదానందమూర్తీ-మాపై చూపుమా కరుణా ||ఆరతి తుకారామా||
రాముడు సంద్రములో - రాళ్ళను ఉద్ధరించే
ఆ విధి తుకొబాది - గ్రంథమును రక్షించె || ఆరతి తుకారామా||
నీ మహిమలను విని - బ్రహ్మరూపుడ నీవని
నీకు రామేశ్వరుడు - పాదపూజలు చేసెను || ఆరతి తుకారామా||

(4)

జై జై వెంకయార్య నీవు - కోవెలలో నిదురించుము
ప్రేమా భక్తితో భక్తులందరము-జోలపాటలు పాడెదము ||జై జై||

1. తల్లీ బిడ్డను పెంచిన విధముగా భక్తులను పోషించితివి ||2|
   వ్యాధులను, పోగొట్టి స్వామి - దుఃఖమును తొలగించితివి ||2||
   ఆపదలన్నీ నిర్మూలించి - దర్శనమిచ్చి బ్రోచితివి ||2||
   అందుకే నీవు అలసిపోతివి-ఇక విశ్రాంతి గైకొనుమా ||జై జై||
2. క్షమా అనే సుందరపానుపుపై - పుష్పంబులనే పరచితిమి ||2||
   ప్రేమా భక్తితో చిత్తశుద్ధితో - పూజలను మేము చేసితిమి ||2||
   పంచప్రాణా ఆరతినిచ్చి - సుబుద్ధిజ్యోతి వెలిగించి ||2||
   అత్తరు పరిమళ గంధమును భక్తితో చల్లిరి గైకొనుమా ||జై జై||
3. నీ చరణాలు విడిచి వెళ్ళుటకు ఎంతో దుఃఖము కలిగెనయా ||2||
   ఆజ్ఞనిచ్చిన ఆశీర్వాదము - గైకొని ఇంటికి పోదుమయా ||2||
   మా మనసులను నీ చరణములపై-నిలిపిన శాంతి కలుగునయా||2||
   తెల్లవారగానే నిద్దురలేచి-మాకు హితమును నేర్పుమయా ||జై జై|

(5)

1. వెంకయ్యస్వామి సుఖముగ నీవు నిద్దురపోవయ్యా-స్వామి నిద్దురపోవయ్యా
   చిన్మయరూపా-ఏకాంతముగా-విశ్రాంతి గొనుమయ్యా॥
2. వైరాగ్యంబు కల్గిన కుంచెతో స్థలమును తుడిచితిమి-స్వామి స్థలమును తుడిచితిమి
   దానిపైన కరుణారసముల జలమును చల్లితిమి ॥ వెంకయ్యస్వామి॥
3. నీ పానుపునకు మెట్లుగా చేసితి - నవవిధుల భక్తి-స్వామి నవవిధులభక్తి
   జ్ఞానమనే సెమ్మెలలోనా - వెలిగించితి జ్యోతి ॥ వెంకయ్యస్వామి ॥
4. భక్తిభావన హృదయపు మనస్సు పువ్వులుగా చేసీ-స్వామి పువ్వులుగా చేసీ
   నీ పానుపును ఆనందముగా - అలంకరించితిని॥వెంకయ్యస్వామి ॥
5. ద్వైతము నిండిన హృదయ కవాటము-మూసి వేసితిని - స్వామి మూసి వేసితిని
   దుర్బుద్ధియను ముడులను విప్పి - తెరను దించితి ॥ వెంకయ్యస్వామి॥
6. ఆశామోహ కల్పనలను వదలివేసితిని - స్వామి వదలివేసితిని
   దయా క్షమా శాంతి కోరి - నీ దరి చేరితిని ॥ వెంకయ్యస్వామి ॥
7. అలక్ష్యమైనా సుఖమును పట్టు పానుపు చేసితి స్వామి పానుపు చేసితి
   నిరంజన సద్గురు స్వామి - పవళింపజేసి ॥ వెంకయ్యస్వామి ॥

(6)

విఠలా ప్రసాదము - లభించెనయ్యా
విచారించగా మీ శ్రమ - తెలుసుకొంటిమయా
చల్లని స్వామీ - సుఖముగ నిద్దురపోరా గోపాలా సద్గురు స్వామి దయాళా
మా గృహాలకు పోవుటకు - ఆయేను వేళా
కష్టాలన్ని తెలుపుటకై - మరలా లేపెదము, స్వామీ మరలా లేపెదము మీకు తెలిపిన దోషాలన్ని హరించిపోవును || చల్లని స్వామి ||
అందరిలోనా నీవు కూడా ఒకరని తలచితిని, స్వామీ ఒకరని తలచితిని
అందుకే ఉత్తమ భోజనమును - నివేదించితిని || చల్లని స్వామి ||

శ్రీ సచ్చిదానంద సద్గురు భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి మహారాజ్‌కీ జై

రాజాధిరాజ యోగిరాజ పరబ్రహ్మ శ్రీ సచ్చిదానంద సద్గురు భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి మహారాజ్ కీ జై

(పవళింపు ఆరతి సమాప్తము)

భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వామి
భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి దారము – పాట

దారములిచ్చే వెంకయ్య స్వామి - మా 'ఆధారము' నీవేగా
భారము మోసి బాధలు తీర్చే - స్వామి నీవేగా - మా స్వామి నీవేగా
ఓం నారాయణ - ఆది నారాయణ - ఓం నారాయణ ||దారములిచ్చే||
మాలో ఉండే దుష్టబుద్ధులకు కళ్ళెము నీ దారం
మా కర్మపరంగా వచ్చు బాధలకు మీ దారమే ఆధారం
చిక్కుముడులుగా ఉన్న బ్రతుకులకు సూత్రం నీ దారం
సర్వరోగ నివారిణిగా శుభములు కూర్చును నీ దారం
ఓం నారాయణ-ఆదినారాయణ -ఓం నారాయణ ||2|| ||దారములిచ్చే||
గురవయ్య స్వామి, రోశిరెడ్డి తాత, తులశమ్మ, వక్కెమ్మలు
(పెసల) సుబ్బరామయ్య, మాకానిగారు నీ మహిమకు సాక్ష్యాలు
భాగవతోత్తములయ్యిరి ఎందరో - నీ 'శుభదారం' దీవెనతో
గొలగమూడిలో వైకుంఠ ద్వారం నీవిచ్చే ఆ దారం
ఓం నారాయణ-ఆదినారాయణ -ఓం నారాయణ ||2|| |||దారములిచ్చే||
సర్వశక్తులను దారములో నిక్షిప్తం చేశావా!
నీ గొర్రెలన్నింటిని దారముతో నీదరికే చేర్చావా!
జన్మజన్మలకు నీ దారంలో మా బంధం ఉంచుమయా
సదాస్మరామి వెంకయ్య స్వామి - శరణం శరణమయా
ఓం నారాయణ - ఆదినారాయణ - ఓం నారాయణ ||2|||దారములిచ్చే||
నీదు పలుకులే నిత్యసత్యాలై ఇలలో నిలిచెనయా
నీ తంబుర నాదం తుంబుర గానం మరిపెను ఓ స్వామి
నీ గుండం చుట్టూ తిరిగిన చాలు కర్మ నశించునయా
నీదర్శనభాగ్యం పొందిన చాలు జన్మ ధన్యమయ్య - మా జన్మ ధన్యమయ్యా

ఓం నారాయణ-ఆదినారాయణ-ఓం నారాయణ ||2|| ||దారములిచ్చే||

డాక్టర్ వెంకయ్య స్వామి.....పాట

ఆహా నీ వైద్యము! ఎంత విచిత్రం
స్వామి నీ వైద్యము మహా విచిత్రం - స్వామి నీ వైద్యము మహా విచిత్రం
వెంకయ్య స్వామి నీ వైద్యము మహా విచిత్రం || 2||
క్షయవ్యాధికిచ్చావు - బొంతజెముడు పాలవైద్యం
చలి జ్వరానికిచ్చావు - పచ్చి శనక్కాయ వైద్యం
బుగ్గలూటి కురుపుకు - నీ ఎడమకాలి దుమ్ము వైద్యం
బిడ్డ పొట్టగడ్డకు - దిగుడు బావి నీళ్ళ వైద్యం || ఆహా! నీ వైద్యము||
పిచ్చిపట్టిన వానికి - గుండంలోని పొగ వైద్యం
తేలు, పాము కాట్లకు - మంత్రించిన గుడ్డ వైద్యం
వాస్తుకాని ఇళ్ళకు - నీ వాక్కుతోనే వైద్యం
పంట రాని చేలకు - ఆదొరువు నీళ్ళ వైద్యం || ఆహా! నీ వైద్యము||
గర్భశోకమైన తల్లికి - రెండు రోజులభజన వైద్యం
కడుపునొప్పి వ్యాధికి - చెప్పకుండా అతిథి వైద్యం
పక్షవాత వ్యాధికి - చక్కెరస్వప్నం వైద్యం
మూత్రపిండాలవ్యాధికి - ఉప్పులేని తిండి వైద్యం || ఆహా! నీ వైద్యము ||
పాము మచ్చలపొడ వ్యాధికి - నీ ఊధియే వైద్యం
ట్రాక్టరు క్రింద పడ్డవానికి - నీ కేకలే వైద్యం
కన్నీటికి కరిగిపోయే (స్వామి వెంకయ్య స్వామి) స్వామి వారి దివ్య వైద్యం
అందుకనే చేస్తాను - నా బ్రతుకే నీకు నైవేద్యం || ఆహా! నీ వైద్యము||
విడిపోయిన కాపురాలకు - నీ దర్శనమే వైద్యం

తాగుబోతువానికి - వాని మత్తుతోనే వైద్యం
కోడిపందాలవానికి - నీ కోడికూతతో వైద్యం
అందరికి నీవు వైద్యం - నీకు మాత్రం కర్మ వైద్యం
అందుకే నీ లీలలు - అనుభవైక వైద్యం ||ఆహా! నీ వైద్యము||

శ్రీ స్వామి అష్టోత్తర శత నామావళి

1. ఓం సర్వసమర్థ సద్గురు శ్రీ స్వామి నాథాయ నమః(9 సార్లు)
2. ఓం గురుదేవ దత్తాత్రేయాయ స్వామి నాథాయ నమః(9 సార్లు)
3. ఓం విశ్వప్రాణాయ స్వామి నాథాయనమః(9 సార్లు)
4. ఓం పంచభూతాత్మ స్వరూపాయ నమః
5. ఓం ప్రాణలింగ స్వరూపాయ నమః
6. ఓం విశ్వలింగాయ నమః
7. ఓం చిదంబరాయ నమః
8. ఓం బహిరంతర్వ్యాపినే నమః
9. ఓం దేహస్థ పృథ్వి వ్యాపస్తేజో వాయురాకాశ స్వరూపాయ నమః
10. ఓం చిద్రూపాయ నమః
11. ఓం చైతన్య లింగాయ నమః
12. ఓం సర్వవ్యాపినే నమః
13. ఓం దిగంబరాయ నమః
14. ఓం కేవలాయ నమః
15. ఓం విశ్వసాక్షిణే నమః
16. ఓం సర్వజీవ స్వరూపాయ నమః
17. ఓం నామరూపరహితాయ నమః
18. ఓం సర్వనామరూపిణే నమః
19. ఓం విశ్వరూపాయ నమః
20. ఓం విరూపాయ నమః
21. ఓం విరూపాక్షాయ నమః

22. ఓం నిర్గుణాయ నమః
23. ఓం నిశ్చలాయ నమః
24. ఓం చంచలాయ నమః
25. ఓం అరిషడ్వర్గ వినాశకాయ నమః
26. ఓం దృశ్యాయ నమః
27. ఓం దృగ్రూపాయ నమః
28. ఓం హృదయాయ నమః
29. ఓం సర్వలోకాత్మకాయ నమః
30. ఓం సర్వలోక సాక్షిణే నమః
31. ఓం సర్వదేవతాస్వరూపిణే నమః
32. ఓం ఆకాశగమనాయ నమః
33. ఓం గమనాగమనరహితాయ నమః
34. ఓం సర్వత్ర స్థితాయ నమః
35. ఓం సన్మాత్రాయ నమః
36. ఓం సర్వాధారాయ నమః
37. ఓం నాథ నాథాయనమః
38. ఓం యోగాయ నమః
39. ఓం యోగీశ్వరాయ నమః
40. ఓం యోగయోగ్యాయ నమః
41. ఓం యోగ గమ్యాయ నమః
42. ఓం సర్వయోగ స్వరూపాయ నమః
43. ఓం సర్వయోగి స్వరూపాయ నమః
44. ఓం సిద్ధిదాయ నమః
45. ఓం సిద్ధాయ నమః

46. ఓం సిద్ధయోగినే నమః
47. ఓం సర్వ సిద్ధసేవితాయ నమః
48. ఓం సర్వసిద్ధిసేవితాయ నమః
49. ఓం విఘ్నరాజాయ నమః
50. ఓం విఘ్నహంత్రే నమః
51. ఓం విచిత్ర వేషాయ నమః
52. ఓం చిత్తచాంచల్యవినాశకాయ నమః
53. ఓం భేదవర్జితాయ నమః
54. ఓం కృపా నిధయే నమః
55. ఓం కరుణామూర్తయే నమః
56. ఓం సమదర్శినే నమః
57. ఓం ఆత్మ దర్శినే నమః
58. ఓం పరమాత్మ స్వరూపాయ నమః
59. ఓం వర్షరూపక యజ్ఞకృతే నమః
60. ఓం సకాల వర్షధాత్రే నమః
61. ఓం సద్ధర్మ సంరక్షకాయనమః
62. ఓం సదాచార విగ్రహాయ నమః
63. ఓం ఆచార వర్జితాయ నమః
64. ఓం రోగనివారిణే నమః
65. ఓం సర్వశాస్త్ర స్వరూపాయ నమః
66. ఓం సర్వాచార సంసేవితాయ నమః
67. ఓం వేద వేద్యాయ నమః
68. ఓం వేదాత్మనే నమః
69. ఓం వేదకర్తే నమః

70. ఓం వేదసంరక్షకాయ నమః
71. ఓం యజ్ఞాయ నమః
72. ఓం యజ్ఞ పురుషాయ నమః
73. ఓం యజ్ఞభోక్తే నమః
74. ఓం యజమానినే నమః
75. ఓం జ్ఞానయజ్ఞాయ నమః
76. ఓం ధ్యానయజ్ఞాయ నమః
77. ఓం బోధయజ్ఞాయ నమః
78. ఓం భక్తియజ్ఞాయ నమః
79. ఓం సృష్టియజ్ఞాయ నమః
80. ఓం చిదగ్ని కుండాయ నమః
81. ఓం విభూతయే నమః
82. ఓం లీలాకల్పిత బ్రహ్మాండమండలాయ నమః
83. ఓం సంకల్పిత సర్వలోకాయ నమః
84. ఓం ఆహారాయ నమః
85. ఓం నిరాహారాయ నమః
86. ఓం తీర్థపాదాయ నమః
87. ఓం తీర్థపాలకాయ నమః
88. ఓం త్రికాలజ్ఞానాయ నమః
89. ఓం కాలరహితాయ నమః
90. ఓం దృక్ దృశ్యభేద వివర్జితాయ నమః
91. ఓం ప్రణవాయ నమః
92. ఓం శబ్ద రూపిణే పరబ్రహ్మణే నమః
93. ఓం దేవాలయాయ నమః

94. ఓం సర్వ ధర్మ సంసేవితాయ నమః
95. ఓం సర్వధర్మ సంస్థాపకాయ నమః
96. ఓం ధర్మ స్వరూపాయ నమః
97. ఓం అవధూతాయ నమః
98. ఓం లీలామానుష విగ్రహాయ నమః
99. ఓం లీలా విలాసాయ నమః
100. ఓం స్మృతి మాత్రప్రసన్నాయ నమః
101. ఓం గోలగమూడి ఆశ్రమవాసినే నమః
102. ఓం భక్త భారభృతాయ నమః
103. ఓం విశ్వప్రేరణాధికారిణే నమః
104. ఓం సర్వప్రేరణాధికారిణే నమః
105. ఓం సర్వసమర్థాయ నమః
106. ఓం సచ్చిదానంద స్వరూపాయ నమః
107. ఓం గురుభక్తిప్రదాత్రే నమః
108. ఓం ఆత్మ జాన ప్రదాత్రే నమః

అష్టోత్తర శత నామావళి సంపూర్ణం

శ్రీ వెంకయ్య స్వామివారి భజన

కాపాడవయ్యా వెంకయ్య స్వామి ||కా||
శ్రీ గొలగమూడిలో కొలువున్న స్వామి ||కా||
అగ్నిగుండములోన - వెలుగొందు స్వామి ||కా||
అన్నదాన ప్రియనే - ఆనంద స్వామి ||కా||
సకల సౌఖ్యాలు ఇచ్చేటి స్వామి ||కా||
కోరిన వరము, నొసగేటి స్వామి ||కా||
సమర్థ సద్గురు శ్రీ స్వామి నాధ ||కా||
బ్రహ్మ తేజస్వీ బ్రహ్మాండనాధ ||కా||
త్రిమూర్తి రూపా త్రినాధ దేవా ||కా||
ప్రాణశక్తిలో కొలువైన స్వామి ||కా||
అఖిలము, నీవైన - సర్వాంతర్యామి ||కా||
మోహ, మదాలు తొలగించు స్వామి ||కా||
మా తల్లి, తండ్రి నీవేను స్వామి ||కా||
మా తోడు నీడగ నడిపించు స్వామి ||కా||
సర్వదేవతా రూపము నీవే ||కా||
కొలచిన వారి దేవుడ నీవే ||కా||
ఆపద బాపేటి దైవము నీవే ||కా||
సకలము నీవైన సర్వాంతర్యామి ||కా||
వేలి ముద్రతోనే - వేదన తీర్చే ||కా||
విశ్వమంతా నిండి - వెలుగొందు స్వామి ||కా||
చూపులేని వారి దీపము నీవే ||కా||
ఆపద తీర్చేటి, అనాధనాధ ||కా||

దీనుల పైన దయగల స్వామి ||కా||
సమర్థ సద్గురు శ్రీ స్వామినాధ ||కా||
విశ్వ ప్రాణాయ శ్రీ స్వామినాధ ||కా||
తులసమ్మను కాచి, బ్రోచిన స్వామి ||కా||
నీ పాద సేవయే నిజమైన ధ్యానం ||కా||
చరణమే శరణం, దేవాదిదేవా ||కా||
ముక్కోటి దేవుళ్ళు నీ రూపమయ్యా ||కా||
రాముడు నీవే, కృష్ణుడు నీవే ||కా||
ఆపద్బాంధవ - శ్రీ గురునాధా ||కా||
సాధన మార్గాన్ని చూపిన దేవా ||కా||
శ్రీ గొలగమూడి, ఆశ్రమవాసి ||కా||
సర్వయోగముల రూపము నీవే ||కా||
కలియుగ నాధ కామితఫలదా ||కా||
వీరరాఘవ, స్వామివి నీవే ||కా||
పంచ భూతాలను, శాసించు స్వామి ||కా||
బ్రహ్మాండాలను, సృజించు స్వామి ||కా||
సంకల్ప మాత్రాన కనిపించు స్వామి ||కా||
సాధురూపాయ శ్రీ స్వామి నాధ ||కా||
శ్రీరామ చంద్రాయ, శ్రీ గురునాధా ||కా||
శ్రీ భక్త బృంద వందిత స్వామి ||కా||
విశ్వమే దేహమై వెలుగొందు స్వామి ||కా||
చైతన్య రూపాన వెలుగొందు స్వామి ||కా||
అన్ని జీవుల్లో ఆత్మవు నీవే ||కా||
సర్వత్ర నిండిన సర్వాంతర్యామి ||కా||

సృష్టి యజ్ఞమే నీవైన స్వామి ||కా||
జ్ఞాన స్వరూపా శ్రీ యోగనాధా ||కా||
నాదోపాసన చేసిన స్వామి ||కా||
ధర్మమే తానైన శ్రీ ధర్మతేజా ||కా||
త్రికాల జ్ఞానివై, వెలుగొందు స్వామి ||కా||
అవధూత భగవాన్ వెంకయ్య స్వామి ||కా||
మోక్షము నిచ్చి బ్రోచేటి స్వామి ||కా||
సచ్చిదానంద స్వరూప స్వామి ||కా||
ముక్తి మార్గము చూపించు స్వామి ||కా||
దత్తావతార, దత్తావధూత ||కా||
సమర్థ సద్గురు శ్రీ గురు స్వామి ||కా||
సర్వరోగాలు బాపేటి స్వామి ||కా||
పిలిచితే పలికేటి చల్లని స్వామి ||కా||
విష్ణుస్వరూపా, శ్రీ గురునాధ ||కా||
ఈశ్వర రూపా, శ్రీ గురుదేవా ||కా||
పంచభూతాల - వెలుగొందు స్వామి ||కా||
విశ్వమే దేహమై వెలుగొందు స్వామి ||కా||
వేలాది భక్తుల బ్రోచిన స్వామి ||కా||
కామ క్రోధాలు అణిచేటి స్వామి ||కా||
నీపై భక్తిని కలిగించు స్వామి ||కా||
మా గురువు, మా దైవం నీవే స్వామి ||కా||
మా కంటి వెలుగైన, మమ్మేలు స్వామి ||కా||
తలచిన వారి, తలపు నీవే ||కా||
సకల జీవుల్లో కొలువైన స్వామి ||కా||

నీ రక్ష మాపాలి శ్రీరామ రక్ష ||కా||
విభూధి తోనే – సంపదలిచ్చే ||కా||
నడవలేని వారి చేయూత నీవే ||కా||
చేయెత్తి మ్రొక్కిన చేయూత నీవే ||కా||
దీనబాంధవా దేవాతి దేవా ||కా||
రోసిరెడ్డికి చూపునిచ్చిన ||కా||
నీ నామ ధ్యానమే, నిత్య సౌభాగ్యం ||కా||
ఓ దేవదేవ - మహానుభావా ||కా||
సిద్ధాయ నమః శ్రీ గురునాధా ||కా||
శ్రీ రామ కృష్ణా లీలారూపా ||కా||
అనాధ రక్షక శ్రీ గురునాధ ||కా||
అవధూత గానే - చరించు స్వామి ||కా||
యోగేశ్వరా - శ్రీ యోగినాధ ||కా||
ఏడుకొండల స్వామివి నీవే ||కా||
సర్వాచార సంసేవితాయ ||కా||
పుణ్యతీర్థాల వెలుగొందుస్వామి ||కా||
సర్వజీవుల కాచేటి స్వామి ||కా||
దిక్కులేని వారి దైవము నీవే ||కా||
మహనీయమూర్తి శ్రీ స్వామినాధ ||కా||
లోకాల నేలేటి, శ్రీ సాయినాధ ||కా||
నాలుగు దిక్కులు నిండిన స్వామి ||కా||
విశ్వానికంతా సాక్షివి నీవే ||కా||
పరమాత్మనీవే - పరమార్థ మీవే ||కా||
నిర్గుణాయనమః శ్రీసాయినాధ ||కా||

సర్వశాస్త్రముల వెలుగొందుస్వామి ||కా||
వూధితో బాధలు తీర్చేటి స్వామి ||కా||
ఆధ్యాత్మబోధ చేసిన స్వామి ||కా||
నారాయణ మంత్రంలో నివసించు స్వామి ||కా||
గొలగమూడిలో కొలువున్న స్వామి ||కా||
కోరిక తీర్చి, కాచేటి స్వామి ||కా||
ఆత్మజ్ఞానము కలిగించు స్వామి ||కా||
మాపాలి దేవా, మమ్మేలు స్వామి ||కా||
కలియుగనాధ్, కరుణించు స్వామి ||కా||
సర్వదేవతా రూపం నీవే ||కా||
నమ్మిన వారిని దయతో కాచే ||కా||
కాపాడవయ్యా - వెంకయ్య స్వామి ||కా||
కరుణించవయ్యా వెంకయ్య స్వామి ||కా||

ప్రతి వచనమునకు కాపాడవయ్యా వెంకయ్య స్వామి కలిపి చదువవలెను

ఓం జయ జగదీశ హరే – స్వామి జయ జగదీశ హరే
భక్తజనుల సంకటముల – దాస జనుల సంకటముల
క్షణమున – తీర్చెదవే ||ఓం||

1. దుఃఖములన్నియు బాపి - సత్ఫలమిచ్చెదవే
   స్వామి సత్ఫల మిచ్చెదవే ||ఓం||
   సుఖ సంపదలే ఒసగి - సుఖ సంపదలే ఒసగి
   శ్రమ శమియించెదవే - ఓం జయ జగదీశ హరే
2. తల్లియు, తండ్రియు నీవే - శరణము నీవే కాదా
   స్వామి శరణము నీవె కదా
   ఎఱుగను వేరే దైవం - ఎఱుగను వేరే దైవం
   నీదే నా భారం - ఓం జయ జగదీశ హరే
3. నీవే, నిజ పరమాత్మ - సర్వాంతర్యామీ
   స్వామి సర్వాంతర్యామీ
   పరబ్రహ్మ పరమేశ్వర - పరబ్రహ్మ పరమేశ్వర
   ఓ.....సకలాధారా.... ఓం జయ జగదీశ హరే
4. కరుణాపారా కారా లోకపాలకుడ నీవే
   స్వామి పాలకుడవు - నీవే
   నే అజ్ఞానిని స్వామి - నే అజ్ఞానిని స్వామి
   కృపతో కావుమయా - ఓం జయ జగదీశ హరే
5. నీ గుణ గాన మనంతయు - నీవే జీవాధారి
   స్వామి జీవాధారివిలే ...
   ఏ విధి ఇత్తువో దయతో - ఏ విధి ఇత్తువో దయతో
   నాకిక, సద్బుద్ధీ - ఓం జయ జగదీశ హరే

6. బంధ పీడలను బాపి, నా అండవు నీవే ...
స్వామినా అండవు నీవే
కావర చేతులు చాచి - కావర చేతులు చాచి
ద్వారము వేచేను - జయ జగదీశ హరే
7. విషయ వికారము నాపి - దురితము పోనీరా
స్వామి దురితము పోనీరా ...
శ్రద్ధా భక్తిని పెంచే - శ్రద్ధా భక్తిని పెంచే
సద్గురు పదమేరా - ఓం జయ జగదీశ హరే
8. పూర్ణ హృదయ ప్రియా, హారతి - గైకొను ఈ వేళా
స్వామిగైకొను ఈ వేళ
నమః (హ) శివానంద స్వామి
నమః (హ) శివానంద స్వామి
సుఖ సంపదలీవా - ఓం జయ జగదీశ హరే

ఓం జయ జగదీశ హరే – స్వామి జయ జగదీశ హరే
భక్తజనుల సంకటముల – దాస జనుల సంకటముల
క్షణమున – తీర్చెదవె – ఓం జయ జగదీశ హరే
ఓం జయ జగదీశ హరే – స్వామి జయ జగదీశ హరే
భక్తజనుల సంకటముల – దాస జనుల సంకటముల
క్షణమున – తీర్చెదవే – ఓం జయ జగదీశ హరే

సిద్ధమంగళ స్తోత్రము

శ్రీ మదనంత శ్రీ విభూషిత అప్పలలక్ష్మీ నరసింహరాజా |
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీ మదఖండ శ్రీ విజయీభవ ||
శ్రీవిద్యాధరి రాధా సురేఖా శ్రీరాఖీధర శ్రీపాదా !
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీ మదఖండ శ్రీ విజయీభవ ||
మాతాసుమతీ వాత్సల్యామృత పరిపోషిత జయ శ్రీపాదా |
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీ మదఖండ శ్రీ విజయీభవ ||
సత్యఋషీశ్వర దుహితానందన బాపనార్యసుత శ్రీ చరణా |
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీ మదఖండ శ్రీ విజయీభవ ||
సవిత్రకారకచయన పుణ్యఫలభరద్వాజ ఋషి గోత్రసంభవా |
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీ మదఖండ శ్రీ విజయీభవ ||
దో చౌపాతీ దేవ్ లక్ష్మీ ఘన సంఖ్యాబోధిత శ్రీచరణా |
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీ మదఖండ శ్రీ విజయీభవ ||
పుణ్యరూపిణీ రాజమాంబసుత గర్భపుణ్యఫలసంజాతా |
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీ మదఖండ శ్రీ విజయీభవ ||
సుమతీ నందన నరహరినందన దత్తదేవప్రభు శ్రీపాదా |
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీ మదఖండ శ్రీ విజయీభవ ||
పీఠికాపుర నిత్యవిహారా మధుమతి దత్తా మంగళరూపా |
జయవిజయీభవ దిగ్విజయీభవ శ్రీ మదఖండ శ్రీ విజయీభవ ||

మంగళం గురుదేవాయ మహనీయ గుణాత్మనే |
సర్వలోక శరణ్యాయ సాధురూపాయ మంగళం ||
మంగళం వేద వేద్యాయ మేఘశ్యామలా మూర్తయే |
పుంసాం మోహనరూపాయ పుణ్యశ్లోకాయ మంగళం ||
రామచంద్రాయ మంగళం రామకృష్ణాయ మంగళం |
గురుదేవాయ మంగళం సద్గురు దేవాయ మంగళం ||

ముందుమాటలో చెప్పినట్లు నిర్ణీతకాలంలో ఆరతులు ఇవ్వటం ఎంతటి ఉత్తమ సాధనో తెలుపుటకు సద్గురు శ్రీ దర్గాస్వామి తమ ఆశ్రమంలోని దర్బార్ శ్రీ సాయినాథునికి ఇచ్చేవారు. అంతేగాక కొన్ని సందర్భాలలో ఆశ్రమంలో ఉన్న భక్తులు ఆరతికి హాజరు కాకపోతే హాజరైనవారితో "ఆరతికి రావాలని మీరైనా వారికి చెప్పి తీసుకురాలేకపోయారా!" అని మందలించారు.

శ్రీ సుబ్బరామయ్య గారు కూడా తమ జీవిత పర్యంతం శ్రీ సాయి మాస్టర్ నిలయంలో నాలుగు ఆరతులు ఇచ్చేవారు. అంతేగాక ఆరతులు చేసే సమయంలో వాటి అర్థం తెలిసి పాడితే భగవంతుని కృప త్వరగా వస్తుందని తెలుగులోకి శ్రీ సాయిదాసు గారు అనువదించిన ఆరతులను ప్రచురించి ప్రోత్సహించేవారు.

శ్రీ సుబ్బరామయ్యగారు ఇతర ఆలోచనలు వదిలి ఆరతులభావంపై మనసు నిలపటం ఎలా అభ్యాసం చేయాలో తెలుపుతూ, ఆరతులు చేస్తున్నప్పుడు తమకు వచ్చిన ఆలోచనలను విశ్లేషిస్తూ చెప్పినవి మచ్చుకు కొన్ని:

1. ఒకసారి ఒక గ్రంథం రచిస్తున్నప్పుడు మంచి విషయాలు స్వామి స్ఫురింప చేసినవి మరలా మరిచిపోతారేమోనని వ్రాసుకుంటూండటం వలన ఆరతికి 5 నిమిషాలు ఆలస్యంగా

వచ్చారు. ఆరతి తర్వాత చెప్తూ అవసరమనుకుంటే స్వామి మరలా స్ఫురింపచేస్తారు. అది మరచి వ్రాసుకుంటూ ఆరతులు ఆలస్యంగా రావటాన్ని ఖండించారు.

2. మనకు అసందర్భంగా వచ్చే ఆలోచనలు అహంకారానికి గుర్తు అని అంటే స్వామికృప కన్నా మన ఆలోచనలు, పనులవలన అన్నీ జరుగుతున్నాయని మన దృఢమైన విశ్వాసం
3. మన మనస్సు భగవంతుని మీద ఉండవలసిన సమయంలో అన్య ఆలోచనలు వచ్చాయంటే దానికి ముఖ్యకారణం పాపం ఎక్కువగా ఉండటం, పుణ్యం తక్కువగా ఉండటమని అందువలన పుణ్యం పెంపొందించుకోవాలని చెప్పేవారు.

శ్రీ సుబ్బరామయ్య సార్ చెప్పిన భగవంతునికి ఇష్టమైన విషయాలు, పుణ్యం పెంపొందించుకునే మార్గాలు వివిధ సందర్భాలలో వివిధ భక్తులకు, సత్సంగాలలో చెప్పినవి కొన్న ఇక్కడ పొందుపరచాము.

1. ఉదయం నిద్ర లేచిన తర్వాత టాయిలెట్కి వెళ్ళి వచ్చిన తర్వాత వీలున్నంతసేపు భగవంతుని దగ్గర కూర్చొని తమకు చేసిన మేలును గుర్తించాలి.
2. ప్రతిరోజు ఒక నిర్దిష్ట సమయం భగవంతునికి కేటాయించి ఆ సమయంలో ఎక్కడ ఉన్నా పారాయణ, పూజ, నామస్మరణ, ధ్యానం, సత్సంగం, ప్రదక్షిణలు చేయటం మొ||వి ఏది ఇష్టమైతే అవి చేయటం.
3. ప్రదక్షిణలు చేస్తూ స్వామి నామాలు తలచుకుని వాటి అర్థాలని విశ్లేషించుకోవటం.
4. గుడికి వెళ్ళి ప్రదక్షిణలు చేయలేనప్పుడు ఇంట్లోనే

కుర్చీలో మనకిష్టమైన సద్గురుని ఫోటో పెట్టుకుని ప్రదక్షిణలు చేయటం.

5. లీలలు మననం చేసుకుంటూ ప్రేమతో భగవంతుని నామాన్ని వ్రాయటం
6. బియ్యం, కందిపప్పు, శెనగలు మొ||వి శ్రద్ధతో ఏరి, వాటిని స్వామి ధునిలో సమర్పించటం లేదా వాటిని ఇంట్లో వంటలో ఉపయోగించటం.
7. స్వామి దర్శనం చాలా ప్రభావంతమైనది. అందువలన నెలకు ఒకసారైనా, వీలుంటే వారానికి ఒక్కసారైనా, లేదా ప్రతిరోజు స్వామి దర్శన చేసుకోవటం ఉత్తమమని చెప్పేవారు.
8. తైలధారలాగా స్వామి లేదా గురు నామం చింతన / స్మరణ చేయటం.
9. ఎవరితో మాట్లాడుతున్నా వారికి స్వామి లీలలు చెప్పటం వలన రెండు ప్రయోజనాలు. ఒకటి మన సమయం స్వామి చింతనలో గడవటం. రెండవది ప్రక్కవారికి ఏదైనా ఇబ్బందులలో కానీ, ఆపదలో కానీ తప్పకుండా ఏదో ఒక స్వామి లీలవారికి స్ఫురించి స్వామిని ఆశ్రయిస్తారు.
10. ఆలోచనలు లేకుండా నిశ్చలంగా ఎంతసేపు వీలైతే అంతసేపు స్వామి సన్నిధిలో కూర్చోవటం పాపాలు దహించుకుపోతాయని చెప్పారు.
11. కాకబలి పెట్టటంలో శ్రద్ధ: - మనం తయారుచేసుకున్న ఆహారం బయట పడేయటం ఓటి పుణ్యం. అదే ఆహారం ఏదైనా జీవి ఆకలి తీరుతుందని బయట రాయి మీద పెట్టటం మధ్యస్థ పుణ్యం, అదే ఆహారం సాక్షాత్తు భగవంతుడే స్వీకరిస్తాడని

బయట రాయిని శుభ్రంగా కడిగి కాగితంలో గానీ, పళ్ళెంలో గానీ సమర్పించటం గట్టి పుణ్యం.

12. ఆహారం స్వీకరించేటప్పుడు ఎంతమంది కష్టపడితే ఆ ఆహారం మన దగ్గరకి వచ్చిందనే విషయాన్ని విపులంగా స్మరిస్తూ ఆహారం తీసుకోవటం.

4-5-77 న సాధన శ్రద్ధగా చేయలేకపోవటానికి కారణం చెపుతూ దానికి ఏమి చేయాలో శ్రీ భరద్వాజ మాస్టర్ గారు చెప్పిన ఉపాయము:

సాధన చేయాలనిపించడం మరలా అదే క్షణంలో ఇష్టం ఉండకపోవడం ఆహారదోషం వల్లకాని, చెడు స్నేహం వల్లకానీ, వివేక వైరాగ్యాలతో ఆలోచించనందవలకానీ వస్తుంది. ఈ సమయంలో "నేను" ను చూడటం సులువు. ఇదీ సాధ్యం కాకుంటే పవిత్ర గ్రంథపఠనం లేక వ్యాయామం, బాగా వేగంగా నడవటం, ప్రాణాయామం చేయటం వల్ల నిరోధించవచ్చు.

అనేక జన్మ సంప్రాప్త కర్మబంధ విదాహినే ।
జ్ఞానానలప్రభావేన తస్మై శ్రీ గురవే నమః॥

భావము: తన జ్ఞానాగ్ని చేత తనను స్మరించే వారిలో జ్ఞానాగ్నిని వెలిగించి దానిచేత అనేక జన్మలనుండి వారికి ప్రప్తించిన కర్మబంధములను దహించివేయుచున్నాడో అట్టి గురువునకు నమస్కారము.

"శ్రమతో సేవ — సేవతో కైవల్యం" అనే మంత్రం మన నరనరాల్లో జీర్ణమై సత్కర్మాచరణతో, విశ్వగురుసేవతో మన జీవితాలను యజ్ఞమయం చేసుకుందాం!

ఇట్లు, శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్టు

మా ఇతర ప్రచురణల

	పుస్తకము పేరు	ధర
1.	వార్తాలాపము	250
2.	అవధూత లీల,	40
3.	అవధూత లీల, తెలుగు బైండింగ్	80
4.	అవధూత లీల తమిళ్	60
5.	అవధూత లీల కన్నడ	80
6.	అవధూత లీల	30
7.	అవధూత లీల హింది	60
8.	శ్రీ వెంకయ్య స్వామి,	5
9.	స్వామి సన్నిధి	15
10.	అవధూత బోధామృతము	15
11.	చూచి నేర్చుకో	15
12.	గురుస్తుతి	10
13.	బాలల	35
14.	అవధూత లీల CD	20
15.	శ్రీ వెంకయ్యస్వామి,	5
16.	స్వామి కృప తెలుగు	5
17.	స్వామి కృప తమిళ్	5
18.	పిలిచిన పలికే దైవం	5
19.	వెన్నెల పూలు	5
20.	మౌన బోధ	5
21.	బోధ యజ్ఞాయ నమః	5
22.	ధర్మ మూర్తి	5
23.	దివ్య లీలలు	5
24.	వాళ్ళు ఉండే దాన్ని బట్టి గదయ్యా	5
25.	స్మృతి రహిత ప్రసన్నాయ నమః	5
26.	స్మృతి మాత్ర ప్రసన్నాయ నమః	5
27.	స్వామి అనుగ్రహము	5
28.	సర్వ సమర్థుడు	5
29.	నమ్మలేని పచ్చి	5
30.	నమ్మిన వారికి సొమ్ము నమ్మని	5
31.	శ్రీ వెంకయ్య స్వామి	5
32.	వెంకయ్య స్వామి ఆరతులు	10
33.	భజన	2
34.	అసాధ్యము-సుసాధ్యము	5
35.	శ్రీసాయి మాస్టర్ బోధామృతాము	60
36.	అమృత వాక్కులు	5

37.	మృత్యువుపై ఘన విజయము	5
38.	శుద్ధ చైతన్య మూర్తి	5
39.	శ్రీ భరద్వాజ భక్తుల అనుభవాలు	5
40.	మన ధర్మము - కర్తవ్యము	5
41.	మాస్టర్‌గారి సత్సంగము	15
42.	సార్ లేఖలు -1	15
43.	సార్ లేఖలు-2	25
44.	సార్ లేఖలు - 3	10
45.	సార్ సన్నిధి	20
46.	పురుషప్రయత్నం-గురు అనుగ్రహం	5
47.	పతి సేవే పరమాత్మ సేవ	
48.	పతి సేవే పరమాత్మ సేవ	
49.	శ్రద్ధ (SS 0)	5
50.	విశ్వగురుచింతన (SS	5
51.	సాధన (SS 2)	5
52.	శ్రమతో సేవ-సేవతో కైవల్యం	5
53.	పరోపకారార్ధ మిదం శరీరం	5
54.	శ్రీ సుబ్బరామయ్య మహారాజు భక్తుల	25
55.	ధునివాలా దాదా	15
56.	సాయి కృప	5
57.	దైవం మానుష	60
58.	దైవం మానుష రూపేణ(దర్గా స్వామి)	5
59.	యర్ర దర్గా స్వామి	5
60.	రంగన్న బాబు	10
61.	నల్ల మస్తాన్ బాబా	5
62.	అవధూతేంద్ర స్వామి	5
63.	నరోపా జీవిత చరిత్ర	5
64.	పూండి స్వామి	10
65.	నాంపల్లి బాబా	10
66.	మాయి అమ్మ	5
67.	శివనేశన్ స్వామి	10
68.	శివుని ఆజ్ఞ (శ్రీ వెంకటేశ్వర స్వామి)	10
69.	కంచి పరమాచార్య 1	40
70.	కంచి పరమాచార్య 2	40
71.	సుధీంద్ర బాబు	5
72.	నామ కోటి(ఓం నారాయణ, ఆది	20
73.	శ్రీరామ నామ కోటి	15